ఇల్లు దోచుకోడానికి వచ్చిన దొంగపై అతనికి సానుభూతి కలగటానికి కారణం?

ఆర్. పద్మజాచౌధరి కథ

# పాపం పసివాడు

నల్లటి రంగుపూసుకున్నట్లున్న నిశి, నాటి తిథి అమావాస్య అని తెలియచేస్తోంది. చంద్రుని రాకతో సంబంధం లేని ఆధునిక యుగం విద్యుద్దీపాల వెలుగుతో తన దర్పాన్ని ప్రదర్శిస్తోంది. అర్ధరాత్రి వేళ కాబట్టి రహదారిలో అక్కడక్కడా వాహనాలు, వాటిలో నరులూ సంచరిస్తూనే వున్నప్పటికీ, మెయిన్ రోడ్డులో కుడివైపువున్న రెండో వీధిలోకి మలుపు తిరిగేసరికి సంచారం తగ్గి అంతటా నిశ్శబ్దత ఆవరించింది. మళ్ళా యెడమవైపుకు తిరిగేసరికి విద్యుద్దీపాలు ఓడిపోయిన సైనికుల్లా నిలబడి వున్నాయి. నిశ్శబ్దతకు అంధకారం తోడై ఒక్కక్షణం అంధుడిలా, విమూఢునిలా నిలబడ్డాడు చలపతి.

కళ్ళు చికిలించుకొని చీకట్లోకి చూడను ప్రయత్నించి విఫలుడయ్యాడు. చేతికర్రి ఆసరాతో మెల్లగా అడుగులుముందుకు వేసుకుంటూ నడక సాగించాడు.

చీకటి సృష్టించిన బీభత్సం బాహ్యాన్నేకాక అతని అంతరంగాన్నీ ఆవహించింది.

జాగ్రత్తగా ఒక్కొక్క అడుగే ముందుకు వేస్తున్నాడు. ఇరుగు పొరుగూ అతడలా రావడం చూస్తే "యీ వయసులో యితనికి సినిమా కావాల్సి వచ్చిందా?" అనుకుంటారే కానీ, ఆ వయసులో ఒంటరితనం యెంతటి భయంకర శాపంగా మారుతుందో వారికేం తెలుసు? వయసు మీరిన వారి కంపెనీని



త్రోసిపుచ్చే వారేగానీ, వారికోసం కొన్ని నిమిషాల కాలాన్నైనా వెచ్చించగల ఓపిక యెవరికుంది?

అయినా చలపతికి విరక్తి కలగలేదు. వీళ్ళేమనుకుంటే నేమిగాక, యీ వొక్క రాత్రి గడిస్తే చాలు తనకు బోల్డంత కాలక్షేపం, వినోదం. ఆ కాలక్షేపం, వినోదం యెవరివల్ల కలుగుతాయో తెలుసుకున్న కోర్కె

అతని పెదాలమీదకు మధురహాసం, గుండెల్లోకి ఆకాశమంత ఆనందం త్రోసుకు వచ్చాయి.

దాంతో అతనికి అమావాస్య రాత్రి, వెన్నెలరేయిలా అనిపించగా అప్రయత్నంగా అడుగులు వేగంగా పడ్డాయి. చకచకా వెళ్ళి తన యింటి ముందు నిలబడ్డాడు.

రిటైరయ్యాక కట్టుకున్నాడు నాలుగ్గదుల యింటిని. అప్పటికే కూతుళ్ళు, కొడుకులూ పెళ్ళిళ్ళ పేరుతో, ఉద్యోగాల పేరుతో వెళ్ళిపోవడంతో అంతకన్నా పెద్ద యింటి అవసరం కలుగలేదు వారికి. ఆ చిన్న యింటి చుట్టూ కావలసినంత ఖాళీ స్థలం. చలపతి భార్య తన యిష్టం వచ్చినట్లు యెడాపెడా చెట్లు పెంచేసింది. అవి భారీగా పెరిగిపోయి యింటిని చుట్టూ కప్పేసి బయట ప్రపంచం నుండి కొద్దిగా దూరం చేశాయి. పైగా ఆ కాలనీలో పెడగా వుండటం చేత మరి యేకాకిలా వుంది.

జేబులు తడుముకొని కీస్ తీశాడు. ప్రహారీగేటు తీసి లోపలకు ప్రవేశిస్తూనే ఆశ్చర్యపోయాడు.

ముందు గదిలో లైటు వెలుగుతోంది.

అతని గుండె వొక్కక్షణం ఝుల్లుమంది.

సాయంత్రం ఐదు గంటలకు యింట్లోనుండి బయటకొచ్చాడు. అప్పటికింకా చీకట్లు ముసరలేదు. కరెంటు లైట్లువనిలేదు. తాను యింట్లో లైట్ వేయకుండానే వచ్చాడు.

మరి యిప్పుడా లైటేమిటి?

ఎవరొచ్చారు?

ఎవరొస్తారు?

చెలరేగుతున్న కలవరాన్ని జయించడానికి అట్టే వ్యవధి పట్టలేదు.

అదురుతున్న గుండెను అదుపులోకి తీసుకున్నాడు.

ఒక్కక్షణం.

ఒకే ఒక్క క్షణ వ్యవధిలో తలయెత్తిన కోటానుకోట్ల సందేహాలనూ, భయాలనూ స్థిరచిత్తంతో జయించా డు.

కాంపౌండ్ గేటు యథావిధిగా మూసేసి, యెప్పటిలా నిదానంగా, నిబ్బరంగా ముందుకు నడిచాడు.

చిన్నగా తలుపు తట్టాడు.

లోపల వున్నవారు బదులివ్వరు కాబట్టి జవాబు రాలేదు.

అయితే సన్నసన్నగా వినిపిస్తున్న శబ్దాలు వొక్కసారిగా మౌనం దాల్చాయి.

ఇంట్లో నిశ్శబ్దం.

ఇంటి బయట నిశ్శబ్దం.

"తలుపు తియ్యండి" చలపతి.

జవాబును ఆశించడం అవివేకమని అతనికి తెలుసు. బయట గడివేసి చుట్టూ నడుసుకుంటూ యింటి వెనక్కి వెళ్ళాడు.

తలుపు పెట్టడానికి చాచిన అతని చెయ్యి మధ్యలోనే ఆగిపోయింది.

ఎదురుగా పాతిక సం.ల యువకుడు.

కాఫీ రంగు సఫారీ ధరించివున్నాడు. తెల్లటి ఫాలభాగం మీద నల్లటి జుట్టు

వుంగరాలు వుంగరాలుగా పడివుంది. సూదంటు రాయిలా ముక్కు, అతని ఆకర్షణను రెట్టింపు చేసింది. కళ్ళు అందంగానే వున్నాయి. కానీ సమాజం మీద వున్న కసీ విధిపైన కలిగిన ద్వేషాన్నీ అనవసరం లేక పోయినప్పటికీ ప్రదర్శిస్తున్నాయి.

"ఎవరు నువ్వు" అన్నాడు కటువుగా.

అక్కడ వున్నది అనుభవాల పరంపరతో తలపండిన చలపతిలాంటి వృద్ధుడుగాక మరింకెవ్వరైనా నిర్ఘాంతపోవలసిందే.

అతని ప్రశ్న చలపతికి నవ్వు తెప్పించింది.

అతని భుజం మీద నిండుగా వూరివున్న షోల్డర్ బాగ్‌ను గమనించి గమనించనట్లే వూరుకున్నాడు.

చలపతి నవ్వు చూసేసరికి ఆ యువకుడికి ధైర్యం హెచ్చు అయ్యింది. తన పాచిక పారిందన్న సంతోషంతో "ఇంతకూ యెవరు నువ్వు?" అన్నాడు తాపీగా.

"నేనెవర్నో తెలియకుండానే, యీ యిల్లు యెవరికి చెందుతుందో, యిందులో యెవరుంటున్నారో కనుక్కోకుండానే తాళం పగలగొట్టావా?"

ఆ యువకుడు యీసారి తడబడ్డాడు. అదీ క్షణంలో అరనయ్యోవంతు, వెంటనే అతడు తన కుడిచెయ్యి జేబులోకి పోనిచ్చాడు.

అయినా చలపతి నిశ్చితంగా వున్నాడు.

ఆ యువకుడు మెరుపుకన్నా వేగంగా కత్తి తీశాడు.

"కూరగాయల కత్తిలా కనిపిస్తుందా? కాదు ఇది నీ కుత్తుకను నుత్తరించగలదు జాగ్రత్త"

అతని కంఠంలో నాలికిన భగభగలకు చలపతి భయపడలేదు.

నిదానంగా అన్నాడు "చూడు బాబూ, నా మనవడూ నీ యీడు వాడే. వాడు నాలుగేళ్ళప్పుడు యిలాగే చిన్న కత్తెర తెచ్చి చంపేస్తానని నిజంగానే బెదిరించాడు."

"ఏయ్...." గర్జించాడు.

"ఆ కత్తితో నువ్వు పొడిచినా నేను చావ

## నో సెక్స్... నో ఫ్రీడమ్



ప్రపంచంలో అత్యధిక జనాభాను కలిగి ఉన్నా తన ప్రత్యేకతను నిలబెట్టుకొంటున్న దేశం చైనా! ఆ దేశంలో వారి ఆచార వ్యవహారాలు చాలా వింతగా వుంటాయి. ఉదాహరణకు ఈ మధ్యనే ఆ దేశ ప్రభుత్వం విధించిన ఒక ఉత్తర్వును చిత్తగించండి. ఇకనుండీ... ఆ దేశంలో ఏ రచయితా(త్రి) స్వాతంత్ర్యం గురించిగానీ, సెక్స్ గురించిగానీ ఎలాటి రచనా చెయ్యకూడదట! దేశంలోని యువతరాన్ని ఈ ఉత్తర్వుద్వారా కాలుష్యం చేయడానికి కమ్యూనిస్ట్ పార్టీ ప్రయత్నిస్తున్నదని చాలామంది అంటున్నా... ధైర్యంగా ప్రభుత్వాన్ని ఎదిరించే ధైర్యం ఎవరికీ లేదన్నది నగ్నసత్యం.

—జూపిటర్

!నను. అంతగా చచ్చినా నీకు వొరిగేదీ లేదు. అంచేత ఆ కత్తి దాచుకో."

అప్రయత్నంగా అతడు కత్తి జేబులో పెట్టుకున్నాడు.

అతనికిదంతా నిముగ్గా, చికాగ్గా వుంది. సొది వింటున్నంత బోర్‌గా వుంది. టకటకా నిమిషాల్లో పనులు అయిపోవాలని ఆరాటపడే ఆధునిక యువతకు ప్రతినిధి అతడు. వెళ్ళిపోయిన శకంలో పుట్టిన ఆ వృద్ధుని మాటలు వింటూ కూర్చోవడం కాలయాపనగా భావించే వర్గానికి చెందినవాడు.

నిసురుగా చేత్తో చలపతిని పక్కకు నెట్టాడు. కొద్దిగా పక్కకు వొరిగిన చలపతిని దాటుకుంటూ ముందుకు దూసుకుపోబోయాడు.

ఊహించని పరిణామం అవడం చేత చలపతి కొద్దిగా తూలినప్పటికీ వెంటనే సర్దుకోగలిగాడు.

ముడతలుపడి వున్న పొడవాటి తన చేతిని అడ్డగించి అతడ్ని ఆపుచేశాడు.

వయసుమీరిన ఆ చేతిలోని ధారుఢ్యానికి ఆ యువకుడు విస్తుబోయాడు. విడిపించుకోవాలని విఫల ప్రయత్నించాడు.

"ఈ శరీరం చూశావా? కసరత్తులూ, కాయకష్టం చేసిన శరీరం. అడ్డమైన తిండీ, డ్రింక్సు తీసుకొని పెంచుకొన్న వొళ్ళు కాదు యిది"

తన అపమర్దతకు యువకుడు తల వాల్చాడు.

"నాతో పరుగు పందెం కాస్తావా? కుస్తీ పోటీ పడ్తావా?"

అతడు బదులివ్వలేదు.

"హు! మన్వేకాదు యీకాలం కుర్రవాళ్ళే అంత. ఏదీ చేయలేరు. కొంపలు మునిగిపోయినట్లు వ్యాకుల పడటం, దేశం తమకు అపకారం చేసినట్లు వాపోవడం తప్ప. క్షౌరగాయలు కోసుకోను కూడా పనికిరాని ఆ కత్తి తీసుకొని దొంగతనాలు, హత్యలూ చేయను బయలుదేరావా? పెద్ద మొనగాడిలా"?

"హత్య చేయడం నా అభిమతం కాదు."

"ఊరికే ఆ కత్తితో ఆడవాళ్ళను బెదిరించి నగలు లాక్కుందాం అనుకున్నావా?" వొక్క క్షణం ఆగాడు.

అతడు వొంచిన తల ఎత్తలేదు.

"ఏం మాట్లాడవు?" గద్దించాడు.

అతడు పెదవి కదపలేదు.

చలపతి యింట్లో నుండి వస్తున్న గుడ్డి వెలుగులో అతన్ని గుచ్చి గుచ్చి చూశాడు.

కళ్ళలోని ఆ కాఠిన్యమూ, కపి మాటున వొదిగొదిగి దాగిన సౌజన్యాన్ని గుర్తించాడు.

పూర్ణత్వాన్ని సమీపిస్తున్న ఆ వయసులో అతని హృదయంలో మమకారాలకే తప్ప మత్సరాలకు తావులేదు. క్షమించడమే గాని శిక్షించడం యెరుగని చరిత్ర అతనిది.

మెల్లగా అతని చేతి బిగువు సడలింది. వెంటనే ఆ యువకుడు కప్పలా ముందుకు గెంతాడు.

"ఆగు" అన్న గర్జనతో ఆగిపోయాడు.

చలపతి పరీక్షగా చూచి అప్పుడే గుర్తుకు వచ్చినట్లు భుజానికున్న సంచి తీసి ముందుకు పడేశాడు.

"అది తీసుకొని లోపలకు రా" అన్నాడు చలపతి.

అడుగు ముందుకు వేయాలో వెనక్కు వేయాలో తేల్చుకోలేని స్థితిలో వున్నాడు యువకుడు.

"గెటిన్ సైడ్. నేను నిన్నేమీ చేయను లోపలకు రా".

సంశయాత్మకంగా అతడు లోపలకు అడుగు పెట్టాక చలపతి గది తలుపులు గడియ పెట్టాడు.

"కావాలంటే కత్తి దూసి సిద్ధంగా వుండు. నీ ఆస్తి అని కొన్ని నిమిషాలైన నువ్వు నమ్మిన ఆ సంచినీ నీ దగ్గరే వుంచుకో".

సమ్మోహనాస్త్రం తాకిన వాడిలా వెంటనే అతడు కత్తితీసి దూరంగా పడేశాడు. సామాన్లు సంచి అవతలకునెట్టేశాడు.

"కొత్తగా దిగావా?" చలపతి.

"అవును"

"ఇదే మొదటి ప్రయత్నమా?"

"కాదు"

"ఎన్నోది?"

"రెండు"

"తొలి ప్రయత్న విజయం ఎక్కడ సాధించావు?"

" ... ..."

"చెప్పు"

"పిక్ పాకెట్"

"ఎన్నాళ్ళయింది?"

"పది రోజులు"

"అప్పుడే ఆ డబ్బులు అయిపోయాయా?"




ఆంధ్రభూమి

"నా కని దక్కలేదు"

"పట్టేసుకున్నారా?"

తలదించుకున్నాడు.

"బాగా తన్నారా?"

ఈసారి ఆ యువకుడు కళ్ళెత్తి చూశాడు.

నలపతి హృదయం ఆర్ద్రమైంది. "పాపం పసివాడు" అని మూలిగింది.

ఆ యువకుడు అతని కళ్ళల్లో యేమి చదివాడో గానీ అతడితో ఆత్మీయుడిలా చెప్పుకున్నాడు.

"రిపోర్టు యిస్తే పోలీసులు పట్టుకెళ్లారు"

ఇంకేముంది వాళ్ళు చితగ్గొట్టి వుంటారు. నలపతి హృదయం కరుణతో నిండిపోయింది.

"ప్చ్" అన్నాడు బాధగా.

"కేసు బుక్కయ్యిందా?"

" .... "

"అయితే పోలీసుల లిస్టులో వున్నావన్నమాట?"

చివ్వున తలెత్తాడు.

కోపం, రోషం, ఆవేదన, ఆవేశం, సమపాళ్ళలో మిళితమైన కళ్ళను నలపతి మీద కేంద్రీకరించి అన్నాడు. "అదే నా మొదటి కేసు"

"అని పోలీసు వాళ్ళు నమ్మాలని లేదు. చేసింది వొక్కసారే అయినంత మాత్రాన నేరం క్షమార్హం కాదు."

"అంటే వొక్కసారి తప్పుచేసిన పాపానికి జీవితమంతా నేరస్తునిగా బ్రతకాల్సిందేనా?"

"నీకు బాధ్యతలున్నాయా?"

"లేవు"

"మరెందుకు తొందరపడ్డావు. చూడగా చదువుకున్న వానిలా వున్నావు"

"ఇంకా వుద్యోగం దొరకలేదని యింట్లో సాధిస్తున్నారు. ఎగతాళి చేస్తున్నారు"

"అందుకని వుద్యోగం వచ్చిందని అబద్ధం చెప్పేశావు. అవునా?"

తల దించుకున్నాడు.

"నాకు వుద్యోగం వచ్చేవరకే..."

"అని యిప్పుడనుకుంటున్నావు. ఇలా కొన్ని చేసేసరికి నువ్వింకొక పనికి పనికి రావు. మెల్లగా వూబిలోకి దిగిపోతావు. నీ బ్రతుకు అక్కడే అంతమౌతుంది".

"...."

"నీ పేరు? నిజం పేరు చెప్పు"

"జగత్చంద్ర"

"బాగుంది"

"రెండో ప్రయత్నం యెందుకు చేశావు"

"....."

"చెప్పు మరి? మృదువుగా అడిగాడు.

"ఎందుకు చేశావో ఆలోచించగల హృదయానికి అర్థమౌతుంది."

"భేష్. ఎదురు సవాలు బాగుంది. సరే చెప్తున్నాను. ఎలా...

ముద్రపడింది కదా అని మొండికేశావు అంతేనా?"

జగత్చంద్ర నిర్లిప్తంగా చూశాడే తప్ప జవాబివ్వలేదు.

"నీకొక అవకాశం యిస్తాను వినియోగించుకుంటావా?"

జగత్చంద్ర పెదాలు విడివడలేదు. కానీ కళ్ళు "యేమిటది?" ప్రశ్నించాయి.

"నీకేమీ హాని చేయకుండా వదిలేస్తాను. అదిగో నువ్వు సర్దుకున్న సంచిలో యేమున్నాయో గూడా చూడలేదు వెళ్ళిపో... వెళ్ళిపోయి మంచి వ్యక్తిలా , వుత్తమ పౌరుడిగా బ్రతుకు."

జగత్చంద్ర రెండు క్షణాలు కళ్ళు మూసుకుని యోచించుకున్నాడు. సంచిలో వున్న వస్తువుల విలువ తెలిసినప్పటికీ అతడు దానికి లొంగలేదు.

"నాకవేమీ అక్కర్లేదు నన్ను వెళ్ళనీయండి, చాలు" అన్నాడు.

చలపతి నవ్వు గుబురుమీసాల మాటున దాగిపోగా అతడు వెనక్కు తిరిగి తలుపు గడియతీశాడు.


జగత్చంద్ర పంజరంనుండి పారిపోయిన పక్షిలా బయటకు దూసుకుపోయాడు. ఆ యింటి పరిసరాలను వీడాక తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాడు.

* * *

తొలి రేఖల సూర్యకాంతితో సూర్యకాంతం కూడా వచ్చింది. ఆమెతో సందడి, చైతన్యం వస్తాయి. అందరికీ కాదు చలపతికి మాత్రమే. 50 సం.ల సాహచర్యం వారిది. ఇంతవరకూ వార్ని విడదీయగల శక్తి లేకపోయింది. కాని యిప్పుడో, అప్పుడో, రేపో, మాపో, యెప్పుడో వొకప్పుడు ఆ శక్తి తమను వరిస్తుందనీ, విడదీస్తుందనీ వాళ్ళకు తెలుసు. అంతేగాదు రెండోవారి వియోగంలో మరొకరు క్షణమైనా బ్రతకలేమనీ తెలుసు.

పెద్దకొడుకు భార్యకు జబ్బుగా వుందని రమ్మని రాస్తే ఆమె వెళ్ళకుండా వుండలేకపోయింది.

"వెళ్ళి నువ్వు చేసేదేమిటి? అందరికి



## బరువు

గజపతి రావ్‌కి బరువు చూసుకోవాలని మోజుగా వుంది.

వో రోజు ఎవరూ లేకుండా చూసుకుని వెయింగ్ మిషన్ ఎక్కి ఇరవై ఐదు పైసల బిళ్ళ వేశాడు.

మిషన్‌లోంచి బయటకు వచ్చి పడిన కార్డుని చదువుకున్నాడు ఇలా

"వొకేసారి ఇద్దరు ఎక్కకూడదు. మిషన్ పాడైపోయే ప్రమాదం కలదు. గమనించ గోర్తాను"

జె.రాధాకృష్ణ (పొన్నూరు)

అడ్డు" అన్నాడు చలపతి.

సూర్యకాంతానికి భర్తను వదిలి వెళ్ళడం యిష్టం లేదు. కానీ కొడుకు రమ్మన్నాక వెళ్ళకుండా వుండలేదు.

"మీరు రండి. అందర్నీ చూచినట్లు వుంటుంది" అని అతన్ని ప్రోత్సహించింది.

అతడు నిరాకరించడంతో ఒక్కతే వెళ్ళి వచ్చింది.

వస్తూనే చిందర వందరగా వున్న యింటిని చూచి "యిలా తగలడ్డదేం. ఆ పనిపిల్ల రావడం లేదా?" అంది చికాగ్గా.

చలపతి చిరునవ్వు నవ్వి "రాబట్టే యిలా ఉంది" అన్నాడు.

"మరి యీ గందరగోళం యేమిటి?" అంది యింటినిండా పరుచుకు వున్న సామాన్లను చూచి.

"అదంతా ఒక కథలే"

"ఏమిటో? కుతూహలాన్ని ప్రదర్శించరాదనుకున్నా అది దాగనంది.

"రాత్రి మన యింటికి దొంగలొచ్చారు" తాపీగా చెప్పాడు.

"మీతో యేం పని?" మాట జారాకగాని అతను చెప్పిందేమిటో బోధపడలేదు.

"దొంగే? అమ్మబాబో. యేమేమి పోయాయి?" కంగారుగా సామాన్లన్నీ తనిఖీ చేయసాగింది.

"ఏమీ పోలేదు. నువ్వూరికే కంగారుపడకు."

"దొంగ రావడమేమిటి? ఇల్లంతా చక్కబెట్టడమేమిటి? అయినా మన వస్తువులు పోకపోవడమేమిటి? సినిమానా? కథనా?"

చలపతి విలాసంగా నవ్వాడు.

"అవును. సినిమాలో కథలానే జరిగింది" ప్రారంభించాడు.

అతడు చెప్పినదంతా ఆమె తిరిగ్గా విన్నది. "సంబడమే ఘనకార్యమే చేశారు. అయినా వాడు మారి ఉంటాడన్న నమ్మకం యేమిటి? మీ పిచ్చిగాక పోతే ఇలాంటి వాళ్ళను పోలీసులకు అప్పచెప్పాలి" అంది లేస్తూ.

"నేను చేసిన యే పని నీకు రుచించింది" నిష్ఠూరమాడాడు.

"నేను వండిన వంటకం మీకేది నచ్చింది కనుక?" మాటకు మాట అంటించింది వెళ్తూ వెళ్తూ.

కుంకుడు రసంతో పూడకుండా వున్న నాలుగు వెంట్రుకల్నీ రుద్దుకొని, చల్లటి నీళ్ళను బిందెలకొద్దీ పోసుకొని, ప్రయాణపు అలసట'ను పోగొట్టుకుంది . సరాసరి పూజ గదిగా వ్యవహరింపబడుతున్న కొట్లోకి వెళ్ళింది.

తల వంచుకొని దీపపు సెమ్మెలో నూనె పోస్తున్న ఆమె ఒక్కసారి నిశ్చేష్టురాలైంది.

తన కళ్ళను నమ్మలేనట్లు, చూస్తున్న వాస్తవాన్ని జీర్ణించుకోలేనట్లు గిలగిల్లాడి పోయింది.

ముప్పై యేళ్ళవాడు భక్తికొద్దీ, వుండిలేని

బ్రతుకును దొర్లిస్తున్నప్పటికీ రాములవారి ప్రక్కన సేద తీరుతున్న సీతమ్మవారి మెడలోకని చిన్న గొలుసు, దానికి మంగళ సూత్రాలూ చేయించుకుంది. చలపతి జాండిస్ వాతబడి బ్రతుకుతాడో లేదో అన్న అనుమానం వచ్చినప్పుడు భర్తసేవల్లో మునిగి వున్నప్పటికీ యే మాత్రం యేమరుపాటు లేకుండా స్వామివార్ని కొలిచింది. తన భర్త ప్రాణం కాపాడితే అమ్మవారికి బంగారు సూత్రాలు చేయిస్తానని మొక్కుకుంది.

మాట నిలుపుకుంది. ఎన్ని అవసరాలు కలిగినా యెన్ని ఆర్థిక యిబ్బందులు వత్తిడి తెచ్చినా తన మెడలో పసుపుకొమ్ము కట్టుకుని తిరిగిందే తప్ప ఆ బంగారాన్ని ముట్టలేదు.

ఇప్పుడది యెవరు తీశారు?

దానిమీద చెయ్యి వేసే సైర్యానికి యెవరువొడిగట్టారు?

ఆమెకు వెంటనే యేదో స్ఫురించింది. "ఏమండీ" అన్న ఆమె కేక వినగానే చలపతి వొక్క వుదుటున ఆమెను సమీపించాడు.

"ఏమైంది?" అన్నాడు కంగారుగా, భయంగా.

"అమ్మవారి మెడలో సూత్రాలు లేవండీ" అంది. ఆమెకు యేడుపు వస్తుంటే ఆరికట్టలేక పోయింది.

చలపతి నిఠారు అయిపోయాడు.

"ఎలా పోతాయి?" అన్నాడు తడబడ్తూ.

అతనికి తెలుసు భార్య ఆ సూత్రాలమీద యెలాటి సెంటిమెంటును పెంచుకుంటూ వచ్చిందో.

"వాడే., ఆ దొంగవెధవే తీసి వుంటాడండీ"

"ఛ..."

"ఛ. యేమిటండీ? మరేమౌతాయి.? ఇంకెవరు తీస్తారు"

"ఎవరు తీస్తారు" రోజూ ఆ గదికి తాళం వేసే వుంటుంది"

"అవును వేసే వుందండీ. దాన్ని వాడే

## అపోహ ఆత్మహత్యలు



ఈరోజున అందర్నీ భయపెడ్తున్న వ్యాధి ఎయిడ్స్. చాలామంది సరైన వ్యాధిలక్షణాలు తెలియకుండానే తమకు ఎయిడ్స్ వుందని భయపడ్తూ మానసిక సంక్షోభానికి గురవుతున్నారు. ఇటలీకి చెందిన 'గియుసెప్పే' అనే వ్యక్తి తనకు ఎయిడ్స్ వ్యాధి ఉందని భయపడి తన భార్యను ముందుగా పిస్టల్‌తో కాల్చి చంపి తర్వాత తనను తాను కాల్చుకొని ఇద్దరూ చనిపోయారీమధ్య! అలాగే రోమ్‌లోని ఒక టీచర్‌కూడా తనకు ఎయిడ్స్ వ్యాధి ఉందని అపోహపడి దాబా మీదనుండి దూకి ప్రాణం తీసుకొందట. ఈ సంఘటనలు జరిగిన రెండు వారాల క్రితం ఇటలీలోనే ఒక ట్రక్

డ్రైవర్‌కూడా గర్భిణీ భార్యనూ, రెండేళ్ల కుమారుడ్నీ చంపేసి తానుకూడా ఆత్మహత్య చేసుకొన్నాడట! ఏ వ్యాధిఅయినా సరే ఇలా పిరికితనంతో వ్యవహరించడం క్షమించరాని నేరం!

—జూపిటర్

వగులగొట్టాడు.

చలపతి చుట్టూ పరికించి చూశాడు. ఊడదీసిన తాళం కప్పపడి వుంది.

పేరుకేగానీ అది తాళం, యే చిన్న మేకు బెట్టి తీసినా వస్తుంది.

వస్తువు పోయినందుక్కాదు కానీ, మానవత్వం పట్ల అతడు చూపించిన నమ్మకం వమ్ము అయినందుకూ, తెగిపోయిన భార్య సెంటిమెంటుతోపాటు ఆమె హృదయం కూడా పగిలి పోతున్నందుకూ అతడు విచారించాడు.

ఆంధ్రదేశంలో స్త్రీలు మంగళ సూత్రాలలో పెట్టుకునే సెంటిమెంటు అతనికి అర్థం కానిది కాదు. ఆమెకు యెప్పటిలా వుత్తుత్తి కబుర్లు చెప్పి వోదార్చలేక పోయాడు.

విపరీతమైన వూహాలతో, అనుమానాలతో ఆమె దిగ్భ్రుతుంటే శిలలా నిలబడ్డాడే తప్ప కదల్లేక పోయాడు.

* * *

మధ్యాహ్నం వస్తూనే పనిమనిషి రత్తాలు వూర్లో వార్తలు మోసుకొచ్చింది.

"అమ్మగారూ! రోడ్డవతల వుండే కాశీపతిగారింట్లో కూడా దొంగలు పడ్డారటండీ."

"ఎప్పుడే"

"రాత్రేనంట?"

చలపతి వులిక్కిపడ్డాడు.

ఒకే రాత్రి వొకే వీధిలో రెండిళ్ళలో దొంగలు పడ్డారా? అంటే వొకటే గ్యాంగ్ అయ్యివుండాలి.

వాడు తనకు కట్టుకథ వినిపించాడు.

నిజానికి వాడు ఆరితేరిన దొంగ కావాలి. మెత్తగా, మృదువుగా వున్నందుకూ మానవ త్వాన్ని మన్నించినందుకూ వాడు తనను బోల్తా వేశాడు.

తనకు పాఠం చెప్పాడు.

"మీరేదో గాంధీలాగో, క్రీస్తులానో చేశానని మిడిసి పడ్తున్నారు. వాడక్కడ కుషీగా నవ్వుకుంటూ మిమ్మల్నెలా వెర్రి వెంగళాయిని చేసిందో చెప్పుకుని నవ్వుకుంటూ వుండి వుంటాడు" సూర్యకాంతం కంఠంనిండా కసి ధ్వనించింది.

"కాంతం. మనం అనుకున్నట్లు వాడు వొక గ్యాంగులకు చెందినవాడే అయితే అంతే చేస్తాడు. కానీ , అతని చూపుల్లో దాగిన సౌమ్యత నన్ను తప్పుదారిన నడిపించింది. కానివ్వు..." అన్నాడు.

అలా అనుకొని ఆమె సర్దుకోలేకపోయింది.

అతడు మాత్రం విరాగిలా నవ్వుకున్నాడు.

రెండు రోజుల తర్వాత రెండు గంటల ప్రాంతంలో పోలీస కానిస్టేబుల్ వచ్చి "మిమ్మల్ని ఎస్సైగారు పిలుచుకు రమ్మన్నారు" అన్నాడు.

"నేను వస్తువు పోయిందని కంప్లయింట్ యివ్వలేదే"

"అయితే మీ వస్తువూ పోయిందన్నమాట" చలపతి బదులివ్వలేదు. భార్యకు చెప్పి కానిస్టేబుల్ వెంట వెళ్లిపోయాడు.

అతడ్ని చూస్తూనే "మీరేనా చలపతిగారు" అన్నాడు ఎస్సై.

"అవునండీ"

"మొన్న మీ యింట్లో దొంగలు పడ్డారని మీ వీధిలో వారంతా అనుకుంటున్నారు. నిజమేనా?"

"అవునండీ"

"అతడ్ని మీరు పట్టుకున్నారని విన్నాం"

చలపతి తలవూపాడు.

ఇంకొక సందర్భంలో అయితే అతని ఖ్యాతి గర్వంతో విస్తరించేదే కాని ఇప్పుడు తన తెలివి తక్కువతనాన్ని లోకం నిందిస్తుందని సిగ్గుపడిపోయాడు.

"అసలేం జరిగింది?"

చలపతి మొత్తం చెప్పాడు. అమ్మవారి గొలుసు విషయం తప్ప.

"ఏదో గొలుసు పోయిందనుకుంటున్నారు"

రత్తాలుంటే చాలు రేడియోలు అక్కర్లేదు. లోలోపల విసుక్కుంటూ. "అవునండీ" అన్నాడు.


"మీరా విషయం రిపోర్టు యివ్వండి మేం పట్టుకుంటాం" అన్నాడు ఎస్సై.

చలపతికి యిది ఆ దశాబ్ది జోకులా అనిపించినా బాగుండదని నవ్వలేదు.

"బైదిబై మీరు దొంగను స్వయంగా చూశారు కదా? అతడ్ని మీరు గుర్తుపట్టగలరా?"

"తప్పకుండా."

"అయితే పదండి" అంటూ ఎస్సై లేచాడు.



కుర్రవాడెవడో వృద్ధుండుడే అనిపించింది చలపతికి. మౌనంగా ఎస్పైని అనుసరించాడు.

"మాకు అనుమానం వున్న కొందరు పాత, క్రొత్త కేడీలను చూపిస్తాను. మీరు చూసి వాళ్ళలో 'వున్నాడేమో చెప్పండి'' అన్నాడు.

చలపతి వొక్కొక్కర్నే చూశాడు. జగచ్చంద్ర దగ్గర అతని దృష్టి నిలిచిపోయింది.

జగచ్చంద్ర మాత్రం ఏ తప్పూ చేయని వానిలా, యే మాత్రం కలవరం లేకుండా నిలబడి వున్నాడు.

అతనిలోని నైర్మల్యం, నిశ్చలత చూశాక చలపతిలో క్రొత్త వూహాలు వూపిరిపోసుకున్నాడు. అతడీ పనిచేయలేడేమో నన్న సందేహం తలెత్తింది.

"నేరస్తుల్ని కాపాడటం అంటే సంఘానికి ద్రోహం తలపెట్టినట్లే. మీరేదో అసాధారణమైన ఔదార్యాన్ని ప్రదర్శిస్తున్నానని భ్రమపడకండి. లాక్ బ్రేక్ చేసేవాళ్ళు అడ్డువచ్చిన వాళ్ళని హత మార్చడానికి వెనకాడరు. ఉత్తమ పౌరునిగా ద్రోహిని చట్టానికి అప్పజెప్పి అతడినుండీ సంఘాన్ని రక్షించండి'' అన్నాడు ఎస్పై.

ఊగిసలాడుతున్న చలపతి వూహాలు స్థిరత్వాన్ని చేరుకున్నాయి.

"ఇతడు... ఇతడే'' అన్నాడు చూపుడు వేలును జగచ్చంద్ర మీదకు కేంద్రీకరించి.

జగచ్చంద్ర కలవరాన్ని కప్పిపుచ్చుకున్నాడు. క్షణంలో యెప్పటిలా మారిపోయి స్థాణువులా నిలబడ్డాడు.

ఎస్పై అతడేమైనా చెప్తాడేమోనని ఖండిస్తాడేమోనని ఆగాడు. అయినా జగచ్చంద్రలో చైతన్యం లేదు. నిశ్శబ్దంగా నిర్వికారంగా వున్నాడు.

"అవునా?'' అన్నాడు ఎస్పై గద్దిస్తూ.

అతనిలో కదలిక లేదు.

హృదయానికి భావాలు లేనట్లూ కళ్ళకు చూపులేనట్లూ నిలబడి పోయాడు.

"రాటు తేలిపోయాడు'' కసిగా అనుకున్నాడు ఎస్పై.

చలపతి వైపు తిరిగి "మీరిక వెళ్ళండి. వీడి సంగతి మేం చూస్తాం'' అన్నాడు.

చలపతి ఎస్పైకి నమస్కరించి వెనక్కు మళ్ళాడు.

ఇంటి గుమ్మం ముందున్న మెట్లు యెక్కుతుండగా వెనక్కు తిరుగుతున్న పోస్టుమాన్ ఎదురయ్యాడు.

"అమ్మా. వచ్చారా సార్. ఇదిగోండి మీ పార్సెల్'' అన్నాడు.

"నాకు పార్సిలా వింతగా వుంది'' అనుకుంటూ సంతకం బెట్టి తీసుకున్నాడు.

"ఎక్కడనుండీ?'' అంది భార్య లోపలకు వెళ్ళగానే.

మాట్లాడకుండా పార్సెల్ సీల్ తీసి చూశాడు. చిన్న నగల పెట్టెలో సీతమ్మవారి కంఠాన్ని అలంకరించను తహతహలాడ్తూ కనిపించింది బంగారు తాడు.

సూర్యకాంతం తన కళ్ళను తానే

నమ్మలేకపోయింది. ఆత్రంగా, ఆశగా చెయ్యి చాపి దాన్ని అందుకొని పూజగదిలోకి పరుగెత్తింది.

సంపతి పెట్టెలో వున్న చిన్న లెటర్ను మడతలు విప్పి చదివాడు.

"పెద్దవారు కాబట్టి అంకుల్ అంటే మర్యాదగా వుంటుంది. కాని అనే అర్హత లేని వాడ్ని నేనేమోనని అనుమానంగా వుంది.

నేను మీకేమీ కట్టుకథలు చెప్పలేదు. మీ వస్తువును దొంగలించలేదు. పొరపాటున అది నా జేబులోనే వుండిపోయి, నాతోనే వచ్చేసింది, పంపిస్తున్నాను.

మీకొక నిజం చెప్తున్నాను. మీ సమక్షంలో వున్నంతసేపూ నాకు యెప్పుడు బయట పడాలా అన్న ధ్యాస తప్ప మరో ఆలోచనకు తావు లేకపోయింది. తర్వాత ఆలోచించిన కొద్దీ జరిగిందంతా అద్భుతంలాగా, మీరొక అపురూప వ్యక్తిలాగా తోచసాగింది.

మారడానికి 'అవకాశం కలిగించిన మానవతా వాదికి మరోసారి కృతజ్ఞతలు.

జగచ్చంద్ర.

సంపతి ముఖం తెల్లగా పాలిపోయింది.

నమ్మకద్రోహం చేసిన వానిలా అతడు కుమిలిపోయాడు. తన తొందరపాటుకు, లాభ[illegible]దని తెలిసి నిందించుకున్నాడు.

కొన్ని గంటల ముందుగా ఆ పోస్టు కనుక వచ్చివుంటే ఒక భారత యువకునికి భవిష్యత్తుకు బంగారు బాట పడేది.

కాని చట్టం చేతిలో, సమాజ వ్యవస్థలో అతని అందమైన జీవితం శిథిలంగాక తప్పదు.



## కచేరి

సంగీత కచేరి జోరుగా సాగిపోతోంది. శివరంజని రాగం మొదలెట్టాడు వాసుదేవరావు. జనాలందరూ వెళ్ళిపోయారు. ఒక్క శివరావు తప్ప.

కళ్ళ నీళ్ళు పెట్టుకుంటూ మధ్య మధ్య కళ్ళొత్తుకుంటున్న ఆ ప్రేక్షకుడి దగ్గరకు గానం ఆపి వెళ్ళాడు గాయకుడు.

"అసలైన సంగీత రసికుడవంటే నువ్వే. నా గానానికి నీ కళ్ళు చూడు ఎలా చమర్చాయో" పొంగిపోతూ అన్నాడు గాయకుడు.

"అయ్ బాబోయ్. అందుక్కాదండి నాకేడుపొచ్చింది. మొన్న మా నాన్న చచ్చిపోయేటప్పుడండీ— [illegible] మీరు తిరిగినట్లే మెలికలు తిరిగిపోయాడండీ. నాకా సంగతి గుర్తుకొచ్చి ఏడుస్తున్నానండీ.." అన్నాడు.

—కె.వెంకటరామ అక్కయ్య
(కంకిపాడు)